# తనదాకా వస్తేకానీ

ఓగేటి ఇందిరాదేవి




ప్రమోషను వచ్చి వేరే కాలేజీకి ట్రాన్స్‌ఫరైంది. ఒక ఏడాదిన్నరపాటు ఆ డిపార్టుమెంటులోని మిగిలిన ముగ్గురు ఆనందంగారూ కాంతారావూ లేడీ లెచ్చరరు సుబ్బలక్ష్మి గొడవలు లేకుండా హాయిగా గడిపారు.

కాంతారావుకొక్కడా ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ వచ్చాయి. ఏ కాలేజీ అని చూస్తే గోఖలే పనిచేసే కాలేజీయే - అంటే డిపార్ట్‌మెంట్ హెడ్డుగా గోఖలే వుండగా అసిస్టెంటుగా కాంతారావు వుంటాడన్నమాట తన ఆధిపత్యంలోకి చేరిన కాంతారావుని ఏమి ఏడిపించినా ఏడిపించ సాగాడు గోఖలే. అనుకున్నట్లుగానే - క్లాసులో అటెండెన్స్ వేస్తే ఎందుకు వేశా వంటాడు. వెయ్యకపోతే ఎందుకు

**కాం**తారావూ, గోఖలే ఇద్దరూ ఒకే కాలేజీలో ఒకే డిపార్టుమెంటులో లెక్చరర్లుగా పనిచేస్తున్నారు.

హెడ్‌ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్ అయిన ఆనందం గారు అప్పుడప్పుడు గోఖలేతో ఇబ్బంది పడేవాడు. గోఖలే అయినదానికీ కూడా ఎదిరించే వాడు ఆయన్ని. హెడ్‌గదా అని కాస్తకూడా కేర్ చేసేవాడు కాదు. అలా అని తన వర్కు సిన్సియర్‌గా చేస్తాడా అంటే అదీ లేదు. సరిగా క్లాసులు తీసుకునేవాడు కాదు. జోక్ ఏమిటంటే టి.సి. తీసుకువెళ్ళిపోయిన విద్యార్థులకి కూడా అటెండెన్స్ వేసేవాడు.

కాంతారావు మటుకు నెమ్మదస్థుడు. విద్యార్థులంతా హెడ్డూ కూడా ఇష్టపడేవారతన్ని.

గోఖలే సీనియర్ అవటంతో హెడ్డుగా

వెయ్యలేదంటాడు. నుంచోకుండా కూచొనిపాఠం చెపుతోందని- తొమ్మిది నెలల కడుపుతో వున్న రాజేశ్వరిని ఛడా మడా తిట్టాడూ అంటే ఇహ కాంతారావు మాట చెప్పుకోవలసింది లేదు.

కాంతారావు మటుకు ఎదురు సమాధానం చెప్పేవాడు కాదు. ఏం చెప్పినా 'అలాగేనండి' అంటూ సర్దుకు పోయేవాడు. మిగతా డిపార్ట్ మెంట్ వాళ్ళు కాంతారావుని కోప్పడేవాళ్ళు. ఆ దురహంకారి గోఖలే నోరు మూయించలేవుటయ్యా! అన్నిటికీ తలూపుతావు. లెఫ్ట్ అండ్‌రైట్ ఇచ్చుకోవాలిగాని ఇట్లాంటివాణ్ణి వూరికే వదలకూడదు - అనీ.

పోనీండి మాష్టారూ! ఆయన బాధ ఏమిటో పాపం. ఎందుకలా రుసరుసలాడతాడో తెలీదు.

ఊరుకున్నంత ఉత్తమంలేదు. ఆయనకి మాత్రం తెలీదూ తన కోపమే తన శత్రువు అని. అనేవాడు నవ్వుతూ కాంతారావు.

కాంతారావు భార్యరమణి తొలిచూలు గర్భిణి పురుటికి పుట్టింటికి పంపించమని అడిగారు మామ గారు. ఆయనది పల్లెటూరు. ఇది పట్నం గదా. మంచి హాస్పిటల్స్ వుంటై. ఇక్కడే పురుడు పోసుకోవటం మంచిది. నెలలు నిండుతాయనగా అత్తగార్ని పంపండి చాలు. పురుడైనాక కావలిస్తే మీ ఇంటికి తీసుకెళ్ళి మీ అమ్మాయిని మూడు నెలలుంచుకుందురుగాని - అన్నాడు కాంతారావు. అలాగేనని మామగారు వెళ్ళిపోయారు. ఆయన అటు వెళ్ళారో లేదో రమణి విపరీతమైన కడుపునొప్పితో కిరకిర లాడిపోయింది. కాంతారావు కాలేజీకి బయల్దేరుతున్న వాడల్లా ఆగిపోయి భార్యని హాస్పిటల్‌కి తీసుకెళ్ళాడు. పక్కింటావిడ చూడటానికొస్తే ఆవిడని రమణికి తోడుగా అట్టిపెట్టి నురగలు కక్కుకుంటూ కాలేజీ కొచ్చి పడ్డాడు.

Reflections
Complete Fancy Shop
M.G. Road, VIJAYAWADA - 10.
Fancy Jewellery
Cosmetics
Crockery
Toys & Gifts
Greetings
✆ 0866 - 5541076

అప్పటికే ధూంధాములు చేస్తున్నాడు గోఖలే. కాంతారావు వెళ్ళగానే అగ్గిమీద గుగ్గిలం అయిపోయినాడు. లీవ్ లెటర్ లేకుండా ప్రయర్ పర్మిషన్ అడక్కుండా (ముందస్తు అనుజ్ఞ) కాలేజీ మానేయటం ఒళ్ళు పొగరుకింద లెక్కన్నాడు. అక్కడికీ తొందర్లో పక్కింటి పిల్లవాడు శేఖర్ చేత లేటుగా వస్తానని రాసి ప్రిన్సిపాల్‌గారికి పంపించాడు కాంతారావు. ఆ మాటే అంటే మరింత మండిపడ్డాడు గోఖలే.

ఆ.. ఏమిటీ? లేట్ పెర్మిషన్ లెటరు సరాసరి ప్రిన్సిపాల్‌గారికే డైరెక్ట్‌గా పంపిస్తారా? త్రూప్రోపర్ ఛానల్ (సరియైన కాలువకాదు తెండి) పద్ధతిలో పంపాలని తెలీదా? గవర్న్‌మెంట్ సర్వెంటువై వుండి ముందు హెడ్డుని గౌరవించడం నేర్చుకోలేదా? అని విరుచుకుపడ్డాడు గోఖలే.

ఎడ్డెం అంటే తెడ్డెం అనే ఈయన వితండ వాదానికి చిరాకేసుకొచ్చింది కాంతారావుకి కూడా. అయినా తమాయించుకుని కంగార్లో అలా పంపానండీ మా ఆవిడని హాస్పిటల్లో చేర్చాల్సి వచ్చింది. బంధువులెవరూ దగ్గిరలేరు. నా ఒక్కడికీ కాలూ చెయ్యీ ఆడక.....

"ఆడక ప్రిన్సిపాల్‌గారికి లెటరు పంపాలని తోచింది. అసలు ఎవరికైనా రూల్స్ తెలిసి చస్తేగా. ఇంటి విషయాలు ఆఫీసులో చెప్పవచ్చా? మన జబ్బులూ, ఇబ్బందులూ అన్నీ మరిచిపోయి సరికొత్త ఇనప మనుషులమైపోయి కాలేజీకొచ్చి సేవ చెయ్యాలి. మనకి అంతంత జీతాలిస్తున్నారు మరి. అన్నట్టు భార్య డెలివరీ అని రేపు సెలవు పెట్టేవు గనక.. పెట్టమాకు-నేను సెలవు పెడుతున్నా నాలుగు రోజులు-నా తర్వాత సీనియర్‌వి గనక డిపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జ్‌గా వుండాలి" అన్నాడు గోఖలే.

"సార్! మా మిసెస్ హాస్పిటల్లో వుంది. పరిస్థితి ఎలా వుంటుందో! రేపు నేను సెలవు పెట్టక తప్పదు సార్. ప్రాధేయపడ్డాడు రావు.

అదుగో మళ్ళీ హాస్పిటలంటావు. ఇంటి విషయాలు కాలేజీలో చెప్పకూడదయ్యా అంటే అర్థం కాదా నీకు? గోఖలే గద్దించాడు.

హ్యూమనిటేరియన్ గ్రౌండ్స్ మీద అంటే మానవత్వపు పరిధిలో ఆలోచించండి సార్. ఇలాంటప్పుడు రూల్స్ ఏమిటి? మనిషి బతికితే గదా రూల్స్ మిగిలేది అన్నాడు కాంతారావు.

"అంటే నేను మృగంలా ఆలోచిస్తున్నానంటావా?" రెచ్చిపోయాడు గోఖలే.

ఇంతలో రౌండ్సుకెళ్తున్న ప్రిన్సిపాల్‌గారు అటుగా వచ్చారు. "కాంతారావు గారు లీవు సంగతి తర్వాత చూద్దాం. మీరు పదండి. హాస్పిటల్లో వుండక ఎందుకొచ్చారు, ఆవిడ ఎలా వుందో" అన్నారు.

గోఖలే వంక తిరిగి 'ఏమండీ మీరింకా ఇంటికి వెళ్ళలేదా ఏమిటి' అన్నారు.

'ఇంటికా? దేనికి?' గాభరాగా అడిగాడు గోఖలే. "ప్యూన్ చెప్పలేదన్నమాట. ఇందాక మీ మిసెస్ ఫోను చేశారు. మీ అమ్మాయి ఇంట్లోనించి వెళ్ళిపోయిందిట.... ప్రిన్సిపాల్‌గారు పూర్తిచెయ్యనే లేదు.

"ఆ.. శ్యామల వెళ్ళిపోయిందా? అన్నంత పనీ చేసిందే దౌర్భాగ్యురాలు" అన్నాడు గోఖలే.

"కూల్‌డౌన్, కూల్‌డౌన్ గోఖలే గారూ! బీరువాలో నగలూ, డబ్బూ కూడా కనపడటం లేదని అన్నారు మీ మిసెస్.." ప్రిన్సిపాల్‌గారు పూర్తిచేశారు.

"అయ్యో! అయ్యో! దీనికేం పోయేకాలం వొచ్చిందీ? అంతా తీసుకుపోయి ఆ దాసుగాడి ఎదాన్నపోసి వుంటుంది. ఆ కులం తక్కువవాడితో పెళ్ళిచెయ్యనన్నానని నా మీద కక్ష సాధించిందన్న మాట. మా వూళ్ళో భారీకట్నమిస్తానని చెప్పి ఒక సంబంధం కుదర్చుకొచ్చాను కూడా రేపు అందరం వెళ్ళి గప్‌చిప్‌గా ముడేద్దాం అనుకున్నాను. ఆడపిల్లని కంట్రోల్‌లో పెట్టటం రాక మా ఆవిడ చేసిన నిర్వాకం ఇది. ఇంక నా మిగిలిన పిల్లలకి దిక్కేగతి దేవుడోయ్!" గోఖలే ఆక్రందనని అంతా ఆశ్చర్యంగా చూశారు. గడ్డకట్టిన మేఘం కుండపోతగా వర్షించినట్టుంది.

గబగబావెళ్ళి స్కూటర్ స్టార్ట్ చేశాడు గోఖలే. పరిగెత్తుకెళ్ళి అతన్ని ఆపి "ఆగండి మేష్టారూ ప్రియర్ పర్మిషనూ గట్రా కావాలేమోగదా- ఇదుగో తెల్ల కాయితం, ముందురాసి, ఇచ్చి వెళ్ళండి" అన్నాడు కాంతారావు.

"ప్రయర్‌పర్మిషనా ప్రిన్సిపాల్‌కా? నీకేమన్నా వేళాకోళంగావుందా? అవతల కొంపలంటుకు పోతేనూ, చాల్చాల్లే ఆ కాయితం తీసుకెళ్ళి తుంగలో తొక్కు" అంటూ స్కూటర్ స్టార్ట్ చేశాడు గోఖలే. వెనకాల సన్నసన్నగా వినపడుతున్న నవ్వుల్ని వినిపించుకోలేదు. ★

**'చినుకు' విత్తనాన్ని మొలకెత్తిస్తుంది !**
**'చినుకు' విద్యార్థిలో ఆశ చిగురింపజేస్తుంది.**

# సిరీకరణ

- భగీసు

శిరస్సనే సరస్సులో
కదిలిందో భావ లహరి
జ్ఞానమనే ఉషస్సులో
జ్వలియించిన వాటి సరళి

అక్షర విరులన్నింటిని
పదీకరణ మొనర్చి
పదజాలాలన్నింటిని
వాక్యీకరణ మొనరించి

ఆవాక్య పుంజాలను
పేరాలుగ పేర్చి
ఆపేరాలన్నింటిని
పుటీకరణ మొనర్చి

'సిరీకరణ'తో మొదలై
స్థిరీకరణ జరిగిందని
పుస్తకీకరణతో
తృప్తిగ నిట్టూర్చి.

# ఆ ఒక్కమాటకోసం

- వై.కె. మూర్తి

కురవని ఆ చిన్నవాన చినుకు
చిన్నదిగా కనిపించవచ్చు
ఎక్కడో ఒక దప్పికగొన్నపూవు దానికోసం
కాచుకుని ఉంటుంది
చెప్పబడని ఒక్క చిన్నమాట
చెప్పడానికి చిన్నదిగా అనిపించవచ్చు
ఆ ఒక్కమాటకోసం ఎక్కడో ఒక్క
హృదయం ప్రార్థిస్తుంటుంది.